


నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

23 సోమవారం నవంబర్ 2026 పేజీలు: 3

పిట్టలదొర వేషధారణలో సామాజిక చైతన్యం

- గంజాయి, డ్రగ్స్ నివారణ, రోడ్డు భద్రతపై వినూత్న ప్రచారం
- కోదాడ వారసంతలో ఆకట్టుకున్న ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్



కోదాడ - నవంబర్ 22 (సత్యనిష్ఠ) హాస్యాన్ని, వినోదాన్ని పంచే పిట్టల దొర వేష ధారణకు సామాజిక బాధ్యతను జోడించి ప్రజలను చైతన్య పరుస్తున్నారు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్. ఆదివారం కోదాడ సంతలో, పట్టణ పరిసర ప్రాంతాలలో ఆయన పిట్టలదొర వేష ధారణతో నవ్విస్తూనే ఆలోచింప జేసే మాటలతో వినూత్న ప్రచారం నిర్వహించారు. ?యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల కలిగే సామాజిక, ఆర్థిక, మానసిక, శారీరక, చట్ట పరమైన అనర్థాలను ఆయన తనదైన శైలిలో వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్, కారు నడిపే వారు సీటు బెల్టు ధరించాలని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యాన్ని చేరు కోవాలని పిలుపు నిచ్చారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా కాపాడటంతో పాటు, మరుగున పడుతున్న జానపద కళలను వెలికి తీయడమే తన ప్రధాన ఉద్దేశమని ప్రభాకర్ తెలిపారు.

ఘనంగా 1990-97 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కోదాడ-నవంబర్ 22 (సత్యనిష్ఠ) కోదాడ మండల పరిధి లోని ద్వారకుంట గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో 1990-1997 విద్యా సంవత్సరంలో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చదువు కున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. దొరకుంట గ్రామ పరిధి లోని సాయి గార్డెన్ ఫంక్షన్ హాల్ ఈ వేడుకకు వేదికైంది. ?దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఒకే చోట కలుసు కున్న నాటి మిత్రులు ఒకరి నొకరు ఆప్యాయంగా పలకరించు కుని, చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన నాటి ఉపాధ్యాయు లను పూర్వ విద్యార్థులు శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి గురు భక్తిని చాటుకున్నారు.

పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ డిమాండ్



నల్లగొండ, నవంబర్ 22 (సత్యనిష్ఠ): పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నింటినీ తక్షణమే విడుదల చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడు తూ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో లక్షలాది మంది పేద, మధ్యత రగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లకు వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తూ, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడ వద్దని, ఫీజు రీయింబర్స్‌మెంట్ అనేది విద్యార్థులకు ప్రభుత్వం చేసే దానం కాదని, పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించే సామాజిక బాధ్యత అని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలన్నిం టినీ ఒకేసారి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహేష్ యాదవ్, గూడూరు భాస్కర్, చందూగౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

నిశ్చితార్థ వేడుకలో భీల్యా నాయక్‌పెళ్లి కుమారుడిని ఆశీర్వదించిన బీఆర్ఎస్ నాయకుడు



చింతపల్లి, నవంబర్ 22 (సత్యనిష్ఠ): చింతపల్లి మండలంలోని పాలెం తండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నేనావత్ రాము నాయక్ కుమారుడి నిశ్చితార్థ వేడుకలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతవత్ భీల్యా నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం పెళ్లి కుమారుడిని ఆశీర్వదించి, కుటుంబ సభ్యులతో ఆప్యాయంగా గడిపి ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గోవర్ధనాచారి, మాదగోని కృష్ణ గౌడ్, శివార్ల పర్వతాలు, హరిలాల్ నాయక్, కడారి యాదగిరి, కొండల్ ముదిగొండ సంజీవ, సుందర్, పార్టీ నాయకులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆచరణాత్మక విద్య అందించడమే లక్ష్యం



కోదాడ - నవంబర్ 22 (సత్యనిష్ఠ) తెలంగాణ ఎం, ఎస్, మోడల్ స్కూల్ కరివిరాల, నడిగూడెం, సూర్యాపేట జిల్లాకు చెందిన 9వ తరగతి విద్యార్థు లకు రిటైల్ ట్రేడ్, ఐటీ అండ్ ఐటీఈఎస్ విభాగాల్లో భాగంగా క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహించారు. రిటైల్ ట్రేడ్ విభాగానికి చెందిన విద్యార్థులు మునగాల లోని శ్రీ వెంకటేశ్వర మెగా మార్ట్‌ను సందర్శించి వస్తువుల కొనుగోలు, అమ్మకాలు, ఉత్పత్తుల అమరిక, బిల్లింగ్ విధానం, స్టాక్ నిర్వహణ, కస్టమర్ సర్వీస్ వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అదే విధంగా ఐటీ అండ్ ఐటీఈఎస్ విభాగానికి చెందిన విద్యార్థులు కోదాడ లోని మీట్స్ ఇంజనీరింగ్ కాలేజీని సందర్శించి కంప్యూటర్ టెక్నాలజీ, ఐటీ రంగంలో ఉన్నత విద్య, వివిధ కోర్సులు, సాంకేతిక పరిజ్ఞానం, భవిష్యత్తు ఉద్యోగ అవకాశాల గురించి అవగాహన పొందారు. కళాశాల లోని కంప్యూటర్ ల్యాబ్‌లు, సాంకేతిక సదుపాయాలను పరిశీలిం చారు. ఈ రెండు ఫీల్డ్ విజిట్స్ ద్వారా విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న పాఠ్యాంశాలను క్షేత్ర స్థాయిలో అనుభవ పూర్వకంగా తెలుసు కునే అవకాశం పొందారు. విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధి, పరిశీలనా శక్తి, కమ్యూనికేషన్ స్కిల్స్‌తో పాటు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలపై అవగాహన పెంపొందించడమే ఈ పర్యటనల ముఖ్య ఉద్దేశ మని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి ఈశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమాలను వొకేషనల్ ట్రైనర్లు మధు, రామ్మూర్తి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. విద్యార్థులకు సహకరించిన శ్రీ వెంకటేశ్వర మెగా మార్ట్ యాజమాన్యానికి, మీట్స్ ఇంజనీరింగ్ కాలేజీ యాజమాన్యానికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

పేద ప్రజలకు చేయూత పెన్షన్ల పంపిణీ

24 మందికి ప్రొసీడింగ్ పత్రాలు అందజేసిన సర్పంచ్ ఓర్సు పెంటయ్య



కనగల్, నవంబర్ 22 (సత్యనిష్ఠ): నల్గొండ జిల్లా కనగల్ మండలం కురంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజా ప్రభుత్వ పథకాలలో భాగంగా కొత్తగా మంజూరైన చేయూత పెన్షన్లను 24 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను కురంపల్లి గ్రామ సర్పంచ్ ఓర్సు పెంటయ్య అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ప్రజా సంక్షేమాన్ని ముందు నడిపే ప్రభుత్వం ప్రజలకు మౌలిక సదుపాయాలు కూడా కల్పిస్తుందని, డ్రైనేజీ, సీసీ రోడ్లతో పాటు గ్రామాన్ని అభివృద్ధి దిశలో తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం లక్ష్మారెడ్డి, సెక్రటరీ రాజేందర్ రెడ్డి, వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యమహా ఆర్2 బైక్ షోరూంలో ఘనంగా ఆవిష్కరణ

యువతను విశేషంగా ఆకట్టుకుంటుందని నిర్వాహకుల ఆశాభావం

నల్గొండ, నవంబర్ 21 (సత్యనిష్ఠ): నూతన సాంకేతికత, స్పోర్టీ లుక్‌తో రూపొందించిన యమహా ఆర్2 బైక్‌ను జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో ఉన్న మున్నా యునైటెడ్ యమహా షోరూంలో ఎం.వి. నరేందర్‌రెడ్డి, సీఈఓ అనిల్, విజయ్ కుమార్, బి.ఎం.యాదగిరి రావులు ఘనంగా ఆవిష్కరించారు. అనం తరం వారు మాట్లాడుతూ యమహా అంటే కేవలం మోటార్ సైకిల్ బ్రాండ్ మాత్రమే కాదని, పనితీరు, సాంకేతికత, నాణ్యత, ఆవిష్కరణలతో ప్రతీతి అని పేర్కొన్నారు. నూతన ఆర్2 బైక్‌లో స్పోర్టీ స్టైలింగ్, అధు నాతన సాంకేతికత, రైడర్ సౌకర్యం, భద్రతకు ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. ప్రత్యేకమైన డిజైన్, అధు నిక ఇంజనీరింగ్‌తో రూపొందించిన ఈ బైక్ యువతను విశేషంగా ఆకట్టుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నల్గొండతో పాటు పరిసర ప్రాంతాల్లో యమహా వాహనాలకు మంచి ఆదరణ ఉందని, వినియో గదారులకు నాణ్యమైన వాహనాలను అందించడంతో పాటు విక్రయానంతర సేవలు, నమ్మకమైన సర్వీసి ంగ్ ద్వారా దీర్ఘకాలిక సంబంధాలను కొనసాగించడమే తమ లక్ష్యమని వివరించారు. నూతన యమ హా ఆర్2కు జిల్లా ప్రజలతో పాటు యువత నుంచి కూడా విశేష స్పందన లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

సామాజిక కార్యకర్త యాతాకుల సునీల్‌కు మళ్లీ శస్త్ర చికిత్స

రహదారి ప్రమాదంలో గాయపడిన సునీల్‌కు ఎముక అతికించే చికిత్సపరామర్శించిన న్యాయ సహాయ స్వచ్ఛంద సేవకుడు మహమ్మద్ గౌస్



సూర్యాపేట, నవంబర్ 22 (సత్యనిష్ఠ): నాగారం సమీపంలో గత ఏడాది జరిగిన రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ప్రజా సేవా సంస్థ అధ్యక్షుడు యాతాకుల సునీల్‌కు మరోసారి శస్త్ర చికిత్స నిర్వహించారు. కుడి చేయిపై భాగపు ఎముక పూర్తి స్థాయిలో అతుక్కోకపోవడంతో ఈ నెల 5న హైదరాబాద్ కొంపల్లిలోని కిమ్స్ ఆసుపత్రిలో వైద్యులు ఎముక అతికించే శస్త్ర చికిత్స చేశారు. తుంటి భాగం నుంచి సేకరించిన ఎముకను కుడి చేతికి అమర్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉండడంతో సూర్యాపేటలోని భగత్ సింగ్ నగర్‌లోని స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. సునీల్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న సూర్యాపేట జిల్లా న్యాయ సహాయ స్వచ్ఛంద సేవకుడు మహమ్మద్ గౌస్, ఆత్మకూర్ (ఎస్) మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావు విగ్రహాల నిర్మాణ సంఘం ఉపాధ్యక్షులు బచ్చలకూరి రాము ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

నిరుపయోగంగా ఉన్న టవర్‌ను తొలగించాలి

- **సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య.**

కోదాడ – నవంబర్ 22 (సత్యన్నిష్ట) కోదాడ నియోజక వర్గం పరిధి లోని కాగీత రామచంద్రపురం గ్రామ పంచాయతీ ఆవరణలో పదేళ్లుగా నిరుపయోగంగా ఉన్న బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ టవర్ సమస్యగా మారిందని, దానిని సాధ్య మైనంత త్వరగా తొలగించాలని కాగిత రామచంద్రపురం సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య అధికారులను కోరారు. ఆదివారం ఆమె ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత పదేళ్లుగా ఎలాంటి వినియోగం లేకుండా ఉన్న టవర్ పంచాయతీ ఆవరణలో స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా పలు సమస్యలకు కారణ మవుతోందని తెలిపారు. గ్రామ



పంచాయతీకి సంబంధించిన నిత్య కార్యకలాపాలు, ఇతర కార్యక్రమాల నిర్వహణకు సైతం అడ్డంకిగా మారిందన్నారు. ప్రస్తుతం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి అవసరమైన స్థలం లేక పోవడంతో టవర్ తొలగింపు మరింత అవసరంగా మారిందని పేర్కొన్నారు. నిరుపయోగంగా ఉన్న టవర్‌ను అలాగే ఉంచడం వల్ల పంచాయతీకి ఎలాంటి ప్రయోజనం లేదని, పైగా అభివృద్ధి పనులకు ఆటంకం కలుగు తోందని తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య తీవ్రతను గుర్తించి టవర్‌ను సాధ్య మైనంత త్వరగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

శివాలయ నిర్మాణానికి రూ.1.12 లక్షల విరాళంబీఆర్ఎస్ నాయకుడు భీల్యా నాయక్ అందజేత



చింతపల్లి, నవంబర్ 21 (సత్యనిష్ఠ): చింతపల్లి మండలంలోని తిదేడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయానికి తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేతవత్ భీల్యా నాయక్ రూ.1,12,000 విరాళంగా ప్రకటించి అందజేశారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు తిదేడు గ్రామంలో శివాలయం స్లాబ్ పనులను స్థానిక పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం శివాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఉలపల స్వప్న శేఖర్ రెడ్డి, గోవర్ధనాచారి, బొడ్డుపల్లి పార్వతమ్మ యాదగిరి, మాదగోని కృష్ణ గౌడ్, గంటెల అలివేలు – సోమయ్య, దాసరి కాలమ్మ – ముత్తయ్య, శివార్ల పార్వతలు, శ్రీనివాస రావు, అశోక్ చారి, వెంకటయ్య, ఆంజనేయులు, పాండయ్య, శ్రీధర్ చారి, కృష్ణ యాదవ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కోదండరామాపురం గ్రామంలో ఇందిరమ్మ బీమా ఆన్‌లైన్ నమోదు



కోదాడ – నవంబర్ 22 (సత్యనిష్ఠ) ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీమతి బొబ్బిలి లావణ్య వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీఓ, ఎంఆర్ఓ, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు మరియు సంబంధిత అధికారులు ఎంతో ఓర్పుతో, సమన్వయంతో విజయ వంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ సహకరించి కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పడ్డారు. కార్యక్రమం విజయ వంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాము.

లక్ష్య బంతి ఆటలో మెరిసిన తిప్పర్తి విద్యార్థిని


- **రాష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించిన జేరిపోతుల వర్షిని**
- **అభినందించిన ఉపాధ్యాయ బృందం**



తిప్పర్తి, నవంబర్ 22 (సత్యనిష్ఠ): చిన్న వయసులోనే క్రీడా రంగంలో ప్రతిభ చాటుతూ తిప్పర్తికి చెందిన జేరిపోతుల వర్షిని రాష్ట్ర స్థాయిలో సత్తా చాటింది. లక్ష్య బంతి పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించి అందరి ప్రశంసలు అందుకుంది. తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రధాన మంత్రి శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న వర్షిని సాధించిన విజయంపై పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యా అధికారి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. నరసింహ నాయక్, వ్యాయామ ఉపాధ్యాయుడు నిమ్మల లెనిన్ బాబు, అనుభవజ్ఞ ఉపాధ్యాయుడు దామోదర్ రెడ్డితో పాటు ఉపాధ్యాయ బృందం వర్షినిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

పట్టువస్త్రాలంకరణ వేడుకలో భీల్యా నాయక్చిన్నారులకు శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకుడు

.చింతపల్లి, నవంబర్ 22 (సత్యనిష్ఠ): చింతపల్లి మండల కేంద్రానికి చెందిన కొట్టె కృష్ణయ్య కుమారులు కొట్టె ధనుష్ – కార్తీక్ ల నూతన పట్టువస్త్రాలంకరణ కార్యక్రమం స్థానిక సుమంగళి ఫంక్షన్ హాల్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతవత్ భీల్యా నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ధనుష్ – కార్తీక్ లను ఆప్యాయంగా పలకరించి, చిన్నారులు కలకాలం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. తదుపరి కుటుంబ సభ్యులతో ముచ్చటించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పోలేపల్లి వీరయ్య, జాజాల వెంకటయ్య, వార్డు సభ్యులు ఏనుమోని గణేష్ యాదవ్, కుక్కముడి వెంకటయ్య,



జైపాల్ నాయక్, ముదిగొండ సంజీవ, కొండల్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.